# సాహిత్య తరంగిణి
## (తెలుగు పరిశోధన పత్రిక)

ISSN: 3048-5908 Impact Factor:3.63(SJIF)

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp. 1-4


## "ఇరులలో విరులు" నవల - స్త్రీ జీవన చిత్రణ


**భూక్యా కాశీరామ్**
పరిశోధక విద్యార్థి
తెలుగు శాఖ
హైదరాబాద్ విశ్వవిద్యాలయం



**ఉపోద్ఘాతం:**తెలుగు సాహిత్యంలో కవిగా, కథకుడిగా, నవలకారుడిగా, విమర్శకుడిగా, రచయితగా తన సాహిత్య అస్తిత్వాని నెలకొల్పిన వ్యక్తి ఇనాక్ గారు, తన రచనలో దళిత జీవితాలను సామాజిక నేపథ్యంలో ఆవిష్కరించారు. ప్రతి రచన కూడా దళిత ప్రజల జీవితాలను ప్రభావం చూపిన సమస్యలను ప్రతిస్పందిస్తూ రాశారని చెప్పవచ్చు.ఇనాక్ రాసిన "ఇరులలో వీరులు" నవలలో ప్రధానంగా హరిజన క్రైస్తవ విద్యార్థుల జీవితం విద్యార్థి దశలో ఏ విధంగా ఛిన్నాభిన్నం అవుతుందో సుఖ దుఖాల్ని, ప్రేమ ముసుగులో స్త్రీ జీవితం ఎలా అంతం అవుతుందో ఈ నవలలో వివరించారు.



**కీలకపదాలు:** స్త్రీ జీవితం,తెలుగు సాహిత్యం, దళిత జీవితాల, ప్రేమ ముసుగు


### "ఇరులలో విరులు" నవల - స్త్రీ జీవన చిత్రణ:

ఈ నవల అంతా కూడా హరిజన విద్యార్థుల జీవితం మీదనే నడుస్తుంది. ఈ నవలలో ప్రధాన పాత్ర రమ. పేదరికంలో అట్టడుగు జీవితాన్ని అనుభవిస్తూ గవర్నమెంట్ స్కాలర్ షిప్ తోనే చదువుతూ ఉంటుంది. తండ్రి లేకపోవడంతో ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ హాస్టల్లో ఉండి చదువును కొనసాగిస్తుంది. రమకు హాస్టల్ మెస్ బిల్ మూడువందల రూపాయలు లేకపోవడంతో మెస్ లో రానీయకుండా చేస్తారు. రోజు ఒక పూట తింటూ నీళ్లు తాగుతూ ఆకలిని చంపుకుని కాలం గడుపుతుండేది. రమకు పరిచయస్తుడైన రామంకు ఆర్థిక సహాయం అడుగుతుంది. రామం చాలా సహృదయుడు. అందరికీ సహాయం చేసే గుణం కలవాడు. ఆ మూడు వందల రూపాయలు రామం దగ్గర లేకపోవడంతో తన స్నేహితులను అడుగుతాడు. కానీ ఎవరు కూడా రామంకి ఇవ్వరు. డబ్బులు ఇస్తే తిరిగి రాదు అని నమ్మకం. రామం ఏం చేయాలో తెలియక ఇంటికి వెళ్లి డబ్బులు తీసుకురావడానికి వెళ్తాడు. రమకు మరుసటిరోజు వస్తానన్న రామం కనబడపోవడంతో ఏం చేయాలో తెలియక మౌనంగా వెళ్ళి పోతుంది.

రామం కోసం ఎదురు చూస్తున్న రామను చూసి సుందరం బండి ఆపి తనతో మాట్లాడడానికి ప్రయత్నిస్తాడు. ఇద్దరు కలిసి బీచ్ కి వెళ్తారు. రామ తన అవసరాన్ని గురించి తెలియజేయాలని మనసులో ఆలోచిస్తూ సుందరంతో 'తను మెస్ బిల్ కట్టలేదని మూడు వందల రూపాయలు కావాలని మీరు ఎలాగైనా సహాయం చేయండి' అని అంటుంది. సుందరం ఆశ్చర్యంగా ఆమె వైపు చూస్తూ 'మీరు నిజంగా నన్ను డబ్బులు అడిగారా? ఇది నిజమేనా? మీలాంటి వాళ్లు మా దగ్గర డబ్బులు కూడా అడుగుతారా? మీరు పేదవారు అని తెలుసు కానీ, మరీ మెస్ బిల్లు కట్టలేని స్థితిలో ఉన్నారని తెలియదని పొద్దున్నే ఆ డబ్బులు ఇస్తానని' చెబుతాడు. మరుసటి రోజు సుందరం రమ మెస్ బిల్లు కట్టి వెళ్ళిపోతాడు. హాస్టల్ మేనేజరు రమని పిలిచి మెస్ కార్డ్ ఇస్తాడు. డబ్బులు కట్టింది రామంనా, సుందరంనా అని డైలమాలో ఉంటుంది. రమ తర్వాత సుందరం కట్టి ఉంటాడని అనుకోని కాలేజీకి వెళ్తుంది.

రమ స్నేహితురాలు జానకి. సుందరం అంటే జానకి చాలా ఇష్టం. కానీ రాజేశ్వరి మేడం వల్ల ఇద్దరు మాట్లాడరు. రాజేశ్వరి అంటే జానకి చాలా కోపం. తనకి ఎలాగైనా కోపం తెప్పించాలని రమను తన దగ్గర ఉన్న డబ్బులతో చీరలు కొనిచ్చి అందంగా తయారు చేస్తుంది. రమ అందంగా తయారు అవ్వడం చూసి రాజేశ్వరి మేడం హెచ్చరిస్తూ ఉంటుంది. తన స్థితిని తెలుసుకొని నువ్వు బ్రతకాలని నువ్వు మంచి విద్యార్థిగా ఉండాలని ఆమె కోరుకుంటుంది. జానకితో సాహసం వద్దని చెబుతుంది. ఇక్కడ నిజంగా రమ

ISSN: 3048-5908 Impact Factor:3.63(SJIF)
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp. 1-4

మిస్ బిల్ కట్టలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ ఆ బిల్లు కట్టకుండా రమ్మని చీరలకు, ఆడంబరాలకు మాత్రం ఖర్చు పెడుతుంది. ఎందుకంటే రాజేశ్వరి మేడంకు కోపం రావాలని జానకి ఉద్దేశం.

సుందరం రమ మెస్ బిల్ కట్టినప్పటినించి వారి పరిచయం కాస్తా ప్రేమగా మారుతుంది. కానీ ఆ విషయం తెలుసుకున్న జానకి వాళ్ళ ఇద్దరి మధ్య వైరుధ్యాన్ని పెంచుతుంది. ఎలాగైనా సుందరం నుంచి రమను విడగొట్టాలని ప్రయత్నిస్తుంది. రమ కోసం వచ్చిన సుందరాన్ని రమకు కలవనియకుండా ప్రయత్నిస్తుంది. రమను జానకి తిడుతుంది. సుందరంని తన వైపుకు తిప్పుకున్నావని తిడుతుంది. ఏమిచేయాలో తెలియక రమ చాలా బాధపడుతుంది. తను ఏం తప్పు చేయలేదని తనని ఎందుకు తిడుతుందోనని అర్థం కాక ఏడుస్తూ ఉంటుంది. రమ సుందరంతో మాట్లాడకపోవటంతో అసహ్యించుకుంటాడు.

కొన్ని రోజుల తర్వాత రామం ఊరు నుంచి వస్తాడు. తను తీసుకు వచ్చిన మూడు వందల రూపాయలు రామకి ఇవ్వడానికి హాస్టల్ కు బయలుదేరుతాడు. రమను కలిసి ఆ డబ్బులు ఇవ్వబోతాడు. తన అవసరానికి సుందరం సహాయం చేశాడని, డబ్బు అవసరం లేదని అంటుంది. అప్పుడు ఆ డబ్బులను రామం సుందరానికి ఇచ్చేస్తానని చెబుతాడు. అప్పటినుంచి రమకు రామంపై మంచి అభిప్రాయం వస్తుంది.

క్రిస్మస్ సెలవులని అందరూ తమ ఊరికి వెళ్ళడంతో ట్రైన్ లో జానకి సుందరాన్ని తన వైపుకు తిప్పుకోవాలని చాలా ప్రయత్నం చేస్తుంది. ఇద్దరూ పరిచయం బాగా పెరుగుతుంది. రమ వస్తుందని తెలిసి తల్లి శాంతమ్మ ఇంటిని శుభ్రంగా చెత్తాచెదారం లేకుండా ఉంచుతుంది. రామం కొన్ని రోజుల తర్వాత రమని చూడడానికి ఇంటికి వెళతాడు. క్రిస్మస్ రోజు చర్చిలో రమ పాడిన పాటను ఆనందిస్తాడు. తర్వాత మరోసారి వచ్చేటపుడు చీరలు తెస్తాడు. ఇదంతా తనుకు నచ్చదని చెబుతుంది. రమకు శాంతమ్మ తరఫున సంబంధం వస్తుంది. శాంతమ్మ కూతురు మనసులో ఉన్న మాటను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తుంది. అప్పుడు రామం నిన్ను పెళ్లి చేసుకుంటాడా అని అడిగితే ? తను జీసస్ సాక్షిగా చేసుకుంటాడు ఆ నమ్మకం నాకు ఉందని సమాధానం చెబుతుంది రమ.

సుందరం,జానకి ఇద్దరూ ఒకటైతారు. కాలేజీకి దగ్గరలోనే సుందరం ఇల్లు అద్దెకు తీసుకుంటాడు. ఇద్దరు వేసవి సెలవుల్లో కూడా ఇంటికి వెళ్లకుండా అదే రూములు ఉంటారు. ఇద్దరూ శారీరకంగా కలవడం జరుగుతుంది. సుందరం తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు కావడం వల్ల గారాబం ఎక్కువగా ఉ టుంది. ఏలాంటి బాధ్యతలు లేకుండా పెరుగుతాడు. అమ్మాయిలను చూసి కాలక్షేపం చేస్తాడు.

ఒకరోజు రాజేశ్వరి మేడం తన రూమ్ కి రావడం అక్కడ జానకి ఉండడంతో జానకి బాత్రూంలో దాక్కోవడం, రాజేశ్వరి మేడమ్ వైపు చూసి సుందరం ఏదేదో ఊహించుకుంటాడు. కొంత కాలం తర్వాత జానకి గర్భం దాలుస్తుంది. అది తెలిసి హడావుడిగా సుందరానికి తెలియజేయడానికి ఇంటికి వస్తుంది. మనం పెళ్ళి చేసుకుందామని మీ తల్లిదండ్రులకు ఒప్పించమని అడుగుతుంది. కానీ సుందరం పెళ్ళికి నిరాకరిస్తాడు. తన తండ్రికి తెలిస్తే తనని చంపేస్తాడనే భయం ఉంటుంది. కొన్ని రోజుల తర్వాత జానకి గర్భం తనది కాదని , తన వల్ల వచ్చిందని ఏంటి నమ్మకం? నాలాగే ఎంతో మంది ఉంటారని మాట్లాడతాడు. ఆ మాటలు విన్న జానకి ఆవేదనతో తనని నమ్ముకునందుకు మంచి బుద్ధి వచ్చిందని కోపంతో రగిలిపోతుంది. సుందరంను కొడుతూ తిడుతుంది. నువ్వు ఎంత చెప్పినా నేను నిన్ను పెళ్లి చేసుకోలేనని అని నిరాకరిస్తాడు. జానకి గర్భవతి అని యూనివర్సిటీ మొత్తానికి తెలిసిపోతుంది. అది విన్న రాజేశ్వరి మేడం మోసం చేసింది రామంనే అనుకుంటుంది. తను అనుకున్నట్టే జానకి మోసపోయిందని, సుందరంని పిలిచి జానకికి రామంకు ఏమైనా సంబంధం ఉందా అని అడుగుతుంది. సుందరం తన మీద ఉన్న నిందను రామం పైన నెడుతాడు. ఆ మాట విన్న రాజేశ్వరి వెంటనే రామంని కలవమని చెబుతోంది. జానకి తండ్రిని కూడా పిలుస్తుంది రాజేశ్వరి .

తనకు జానకికి ఎటువంటి సంబంధం లేదని ఆ గర్భం రావడానికి సుందరం కారకుడు అని చెప్పిన కూడా రాజేశ్వరి నమ్మకపోవడంతో, ఆ తప్పు నా వల్ల జరిగే ఉంటే నేను జానకిని పెళ్లి చేసుకుంటాను. ఇటువంటి పరిస్థితిలో ఆమెను వదలను అని చెబుతాడు. ఏడుస్తున్న జానకిని రమ ఒక

ISSN: 3048-5908 Impact Factor:3.63(SJIF)
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp. 1-4

గదిలో ఒదారుస్తూ ఉంటుంది. రామం మాటలు విని జానకి ఏడ్చుకుంటూ వచ్చి తన కడుపులో బిడ్డకు కారణం సుందరం అని చెప్పేసరికి రాజేశ్వరి ఆశ్చర్య పడుతుంది. రామం మాటలకు రమ ఏడుస్తుంది. ఆమెను చూసి జానకి తండ్రి దగ్గరికి వెళ్లి నా కూతురి జీవితం ఆగమైందని ఎడిస్తే జానకి బాధపడాలి. కానీ నువ్వు ఎందుకు ఏడుస్తున్నావు అనే సరికి రామం మీద తన ప్రేమని వ్యక్తపరుస్తుంది.

రాజేశ్వరి వెంటనే సుందరం ఇంటికి వెళ్లి తనకు సంబంధం ఉందా లేదా అని ప్రశ్నిస్తుంది. సుందరం తనకు జానకికి ఎటువంటి సంబంధం లేదని చెబుతాడు. ఆ అబద్ధాన్ని విన్న రాజేశ్వరి సుందరాన్ని కొడుతుంది. ఎంత కొట్టినా, తిట్టినా చెప్పకపోవడంతో చివరికి తన చేతిలో చచ్చి పోతాననే భయంతో నిజం ఒప్పుకుంటాడు. తన తండ్రి భయం వల్ల జానకిని దూరంపెట్టనని చెపుతాడు. తన తండ్రికి పెళ్లికి ఒప్పిస్తానని రాజేశ్వరి అనేసరికి జానకిని పెళ్లి చేసుకుంటానని ఒప్పుకుంటాడు. వెంటనే బండి తీసుకొని జానకి దగ్గరికి వెళ్తాడు. కానీ జానకి అక్కడ ఉండకపోవడంతో సుందరం యూనివర్సిటీకి వెళ్ళి వెతుకుతాడు. కానీ అక్కడ ఉండకపోవడంతో రమను కలిసి జానకి ఎక్కడ ఉందో చెప్పవా అంటూ వేడుకుంటాడు. రాజేశ్వరి మేడం ఇంటికి వెళ్లి జానకిని వెతుకుతాడు. జానకి లేకపోవడం తిరిగి హాస్పటల్లో కనబడటంతో 'జానకీ' అని గట్టిగా అరుస్తాడు. జానకి ఏమీ పట్టనట్టుగా అలానే ఉంటుంది. ఆమెకు పెళ్లి చేసుకుంటానని చెప్తాడు ఐనా వినిపించుకోదు. ఎంతో బ్రతిమాలిన తర్వాత జానకి దగ్గర అవుతుంది.

ఇదంతా జరిగిన తర్వాత సుందరం తండ్రి వచ్చి రాజేశ్వరి మేడం ముందు జానకి తండ్రిని ఒక లక్ష రూపాయలు ఇస్తాను వేరే అబ్బాయితో పెళ్ళి చేయించండి నా కొడుకు తప్పు చేశాడు. వాడిని క్షమించి వదిలేయండి అంటూ చెబుతాడు. సుందరం తండ్రి ఆర్థికంగా బలం కలవాడు. తనకు కోర్టు కేసులు అంటూ అన్నీ తెలుసు. జానకి తండ్రి కూడా ఎక్కడా తగకుండా తనకు కోర్టు వ్యవహారాలు తెలుసు అని సమాధానం ఇస్తాడు. సుందరం తండ్రి చివరికి పెళ్లికి ఒప్పుకుంటాడు. పిల్లలు తప్పుచేస్తే సరిదిద్దాల్సిన బాధ్యత తమదేనని ఒకరికొకరు చెప్పుకుంటారు. సుందరం, జానకి కలిసిపోతారు. అలాగే రమ, రామం కూడా ఒకటైపోతారు.

మనిషికి కావలిసింది నగలు, ధనం, బట్టలు కాదు, ముందుగా ఆకలి బాధ తీరాలి. రమకు తినడానికి తిండిలేదని తెలిసి కూడా జానకి మెస్ బిల్ కట్టకుండా అమెకోసం చీరలు కొంటుంది. ఈ డబ్బే తనకు ఉంటే తన ఆకలి తీరుతుంది అని అనుకుంటుంది. తిండి కోసం ఆకలితో ఉన్న స్త్రీ మనోవేదనను 'రమ' పాత్ర ద్వారా తెలియజేశారు రచయిత.

ప్రేమ ముసుగులో పడి అమ్మాయిల జీవితంలో ఎలా మోసపోతున్నారో ఈ నవలలో 'జానకి' పాత్ర తెలుస్తుంది. యూనివర్శిటీలో చాలా మంది అమ్మాయిలు చదువుకు దూరమై, ప్రేమకు బానిసై మగవాళ్ళని నమ్మి తమ జీవితాలను పోగొట్టుకోవడం జరుగుతుంది.

మరొక పాత్ర 'రాజేశ్వరి'. ఈమెకు జగన్నాథంతో పెళ్లి అయి ఉన్నత చదువుల కోసం వెళ్లినప్పుడు తన భర్త జగన్నాథం అనుమానంతో ఎన్నో ఇబ్బందులు పెట్టినప్పటికీ చివరికి ఆమె అతడిని ఎదుర్కొని, మూర్తి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడుతుంది. చివరికి మూర్తి కూడా మోసగాడు అని తెలిసినప్పుడు సమాజంలో మగవాళ్లను అందరిని ఆమె ద్వేషిస్తుంది.

**సమాజం - స్త్రీ విద్య :**

స్త్రీని విద్యకు దూరం చేసి ఇంటి పనులకే పరిమితం చేసింది ప్రాచీన సమాజం. కానీ నేడు సమాజంలో చాలా మార్పు వచ్చింది. నేడు అనేకమంది స్త్రీలు చదువుకుంటూ, ఉద్యోగాలు కూడా చేస్తున్నారు. స్త్రీ వెనుకబాటుతనాన్ని గుర్తించిన ప్రభుత్వం విద్యలో, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించి వీరి అభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ సమాజం ఇంకా ప్రాచీన ఆచారాలు భావాల నుండి పూర్తిగా బయటకు రాకపోవడం వలన స్త్రీలు విద్యావిధానంలోనూ, ఉద్యోగాలోనూ కష్టాలు ఎదుర్కొంటూనే ఉన్నారు. పురుషుడు స్త్రీ తన కన్న అన్ని అంశాలలో తక్కువగా ఉండాలనుకుంటాడు. వివాహం చేసుకునేటప్పుడు కాబోయే భార్య తన కన్న తక్కువ చదివి ఉండాలని, పెళ్లి అయిన తర్వాత భార్య తన కంటే ఎక్కువ చదువుకుంటాను అంటే అంగీకరించని భర్తలు తక్కువ. ఇనాక్ ఈ నవలలో ప్రధానంగా రాజేశ్వరి పాత్ర కూడా అటువంటిదే. జగన్నాథం, రాజేశ్వరిలకు చదువు సమస్య ఇలాగే ఎదురవుతుంది. జగన్నాథం

ISSN: 3048-5908 Impact Factor:3.63(SJIF)
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp. 1-4

ఎస్.ఎస్.ఎల్.సి కావడం రాజేశ్వరి ఇంటర్ కావడంతో ఇద్దరి మధ్య గొడవలు వచ్చేవి. అందుకే జగన్నాథం రాజేశ్వరిని బి.ఏ చదివించడానికి నిరాకరిస్తాడు. కానీ రాజేశ్వరి బి.ఏ చదవాలని అనుకుంటూ కాలేజీకి వెళ్తుంది. అలా ఇద్దరి మధ్య దూరాలు పెరిగి గొడవలు పెద్దదై చివరికి విడిపోవడం జరుగుతుంది.

స్త్రీని ఎక్కువగా చదివితే అంత కంటే ఎక్కువగా చదువుకున్న వాడిని భర్తగా తీసుకురావడం ఆమె తల్లిదండ్రులకు కష్టం. ఎక్కువగా చదువుకున్న వారికి ఎక్కువ కట్నం ఇవ్వాలి. అందువల్లనే స్త్రీ చదువు తల్లిదండ్రుల ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉంటుంది. అందుకే రమ విషయంలో అలంకరణకు, ఆడంబరానికి అవకాశం ఇవ్వకుండా అబ్బాయిలతో మాట్లాడనీయకుండా దూరం చేస్తుంది రాజేశ్వరి మేడం. తన లాంటి జీవితం ఎవరికి రాకూడదని సంతోషంగా ఉండాలని ఆశిస్తుంది. రమ జీవితం అనునిత్యం ఉన్నతంగా తీర్చిదిద్దాలని అనుకుంటుంది. జానకి స్థానంలో రమ ఉంటే ఆమె జీవితం ఆగం అయ్యేదని అనుకుంటుంది. రమ కూడ జానకి విషయం తెల్సినప్పుడు రాజేశ్వరిని మాతృమూర్తిగా ఆరాధిస్తుంది.

ఈ నవలలో స్త్రీ జీవితాలలో జరుగుతున్నటువంటి మోసాలు ఏ విధంగా ఉన్నాయో సమాజంలో నేటికీ కూడా ఇలా ఎంతోమంది అమ్మాయిలు మగవాళ్ళని నమ్మి మోసపోవడం జరుగుతుందని రచయిత రాజేశ్వరి, జానకి పాత్ర ద్వారా సమాజ వ్యవస్థలో పురుష మోసాలలో స్త్రీ జీవితం ఏ విధంగా నలిగిపోతుందో ఈ నవల ద్వారా తెలియజేశారు .

**ముగింపు**

ఈ నవలలో ఆదర్శవంతుని పాత్రగా రామంని తీర్చి దిద్దారు రచయిత. ఎందుకంటే తన తప్పు లేదని తెలిసిన జానకి విషయంలో ఒకప్పుడు ప్రేమించాడనే ఒకే ఒక్క కారణంతో తను గర్భవతి ఉన్నప్పటికీ కూడా పెళ్లి చేసుకుంటానని చెబుతాడు. జానకి జీవితం ఎక్కడ నాశనం అవుతుందోనని మానవతా దృక్పథంతో ఆదర్శవంతంగా ఆలోచన చేస్తాడు. చివరికి తన ప్రాణంగా ప్రేమించిన రమను కూడా వదిలేయడానికి సిద్ధపడతాడు. అక్కడ రామం త్యాగం ఫలితం కనిపిస్తుంది. రమ ఏడుస్తున్నప్పుడు ఆమె కన్నీళ్లను తుడిచి తన జీవితం అనుకున్న విధంగా లేదని బాధపడుతున్న రమను ఓదారుస్తూ గొప్ప మానవతావాదిగా కనిపిస్తాడు. రామం పాత్రను తీర్చిదిద్దడం రచయిత రచన శైలికి నిదర్శనమని చెప్పవచ్చు. విశ్వవిద్యాలయాల్లో ఉన్నతమైన చదువులు ఉన్నప్పటికీ, వాటిని వినియోగించకుండా అనేక చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను వ్యర్థం చేసుకుంటున్నారని ఈ నవలలో సుందరం పాత్ర ద్వారా మనకు తెలుస్తుంది. ఈ విధంగా ఇనాక్ రాసిన 'ఇరులలో విరులు' నవలలో విద్యార్థుల జీవితాలను ఆవిష్కరించారు.

**అధార గ్రంథాలు:**

1.ఇనాక్, కొలకలూరి. ఇరులలో విరులు, రెండు కళ్ళు-మూడు కాళ్ళు. జోత్యిగ్రంథమాల. విజయవాడ. 2010
2.రవీంద్ర బాబు, ఎ.కొలకలూరి ఇనాక్ రచనలు వస్తురూప పరిశీలన. వెన్నెల ప్రచురణలు. హైదరాబాద్.2008
3. ఆనందారామం, సి. నవలా విమర్శ. హైదరాబాదు. ఉమా పబ్లికేషన్స్. 1994
4. బషీర్, డి. యస్. మునివాహనుడు ఒక పరిశీలన. పాషా పబ్లికేషన్స్. కర్నూలు:1995
5. మృణాళిని, సి. సాంఘిక నవల- కథన శిల్పం. హైదరాబాదు, పర్స్పెక్టివ్స్. 1988